అపరాలకు తెగుళ్ల బెడద

- ఆదిలోనే పంటలపై తెగుళ్ల దాడి
- మందులు పిచికారీ చేస్తున్న రైతులు
- తుని సబ్ డివిజన్‌లో 5,500 హెక్టార్లలో సాగు

కోటనందూరు: తక్కువ పెట్టుబడితో ఆశాజనకమైన ఉత్పత్తులు సాధించే అపరాల పంటపై ఆదిలోనే తెగుళ్ల దాడి చేస్తున్నాయి. ఏటా అపరాల పంటలో వచ్చే ఆదాయం కంటే తెగుళ్ల నివారణకు పెట్టే ఖర్చే అధికంగా ఉంటోందని రైతులు వాపోతున్నారు. డెల్టా ప్రాంతంలో మినుము, పెసర పంటలు ఎకరానికి మూడు నుంచి ఆరు క్వింటాళ్ల దిగుబడి వస్తుంటుండగా తెగుళ్ల, ప్రతికూల వాతావరణంతో మెట్టలో కనీసం ఒకటి నుంచి రెండు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీనికి తోడు ఈ ఏడాది ఖరీఫ్ చివరిలో సంభవించిన తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు అపరాల పంట కొంతమేర దెబ్బతింది. కాగా పండించిన పంటకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మెట్టలో అపరాలపై ఆసక్తి

మెట్ట ప్రాంతమైన తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో సాగునీటి లభ్యత తక్కువగా ఉండటంతో ఖరీఫ్‌లో వరి, దాళ్వాగా అపరాల పంటను సాగు చేయడం పరిపాటి. రబీలో సాగు చేసే అపరాల పంటలకు తెగుళ్ల, చీడపీడలు, కలుపు బెడద ఎక్కువగా ఉంటుంది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న అసమానతలతో పాటు నిస్సారమైపోతున్న భూమి కారణంగా ఏటా పెట్టుబడి పెరిగిపోతోంది. అపరాల ధరలు కూడా ఏటా తగ్గిపోతుండడంతో రైతులు నిరాశకు గురవుతున్నారు. ఈ ఏడాది తుని సబ్‌డివిజన్ పరిధిలో 5,500 హెక్టార్లలో రైతులు అపరాల సాగు చేశారు. ప్రస్తుతం పంటలు ప్రాథమిక దశలో ఉన్నాయి. రెండు, నాలుగు ఆకుల దశలో ఉన్న పంటకు ఆకుదొలిచే, ఆకుముడత, పచ్చ పురుగు తెగుళ్ల ఆశిస్తుండడంతో మందులు పిచికారీ చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.



కాకరాపల్లిలో మినుము పంటకు ముందును పిచికారీ చేస్తున్న రైతు

వ్యవసాయాధికారుల సూచనలు

అపరాల పంట రెండు, నాలుగు ఆకుల దశలో ఉన్నప్పుడు పచ్చపురుగు వ్యాప్తి చెందడం పరిపాటి అని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఈ దశలో వేపనూనె లీటరు నీటికి 5 మిల్లీలీటర్ల చొప్పున కలిపి పిచికారీ చేస్తే నెల రోజుల వరకూ తెగుళ్లు వ్యాప్తి చెందవు. ఇప్పటికే తెగుళ్లు సోకితే క్లోరిపైరిపాస్ మందును లీటరు నీటికి 2.5 మిల్లీ లీటర్లు లేదా లీటరు నీటికి మోనోక్రోటోపాస్ 1.6 మిల్లీ లీటరు చొప్పున కలిపి పిచికారీ చేస్తే తెగుళ్లను అదుపు చేయవచ్చని వివరించారు. తెగుళ్ల తీవ్రత ఎక్కువగా ఉంటే ఎసిఫేట్ లీటరు నీటికి ఒక గ్రాము లేదా డైమెథోయేట్ 1.5 మిల్లీలీటరు మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు.

సస్యరక్షణ చర్యలతో మేలు



వ్యవసాయాధికారుల సూచనల మేరకే రైతులు అపరాల సాగులో క్రిమి సంహారక మందులు వాడాలి. అనవసర మందుల వాడకంతో అదనపు ఖర్చుతో పాటు భూసారం దెబ్బతినే అవకాశం ఉంది. మెరుగైన సస్యరక్షణ చర్యలతోనే మంచి దిగుబడులు వస్తాయి. భూమిలో నీటి లభ్యత అనుకూలంగా ఉండడంతో పంటను జాగ్రత్తగా కాపడుకుంటే పంటకు నష్టం వాటిల్లదు.

– కే జే చంద్రశేఖర్, వ్యవసాయాధికారిణి, కోటనందూరు

క్లుప్తంగా

ఆధ్యాత్మిక వేత్త సుబ్బారావుకు సన్మానం



లింగంపర్తిలో సుబ్బారావును సన్మానిస్తున్న గ్రామపెద్దలు

ఏలేశ్వరం: మండలంలోని లింగంపర్తిలో శుక్రవారం ఆధ్యాత్మిక వేత్త ఆలమూరి సుబ్బారావును ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘ నాయకుడు మాటూరి కృష్ణ ఆధ్వర్యంలో సుబ్బారావును శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకుడు కృష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు సుబ్బారావు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఆధ్యాత్మిక ప్రసంగం ద్వారా సుబ్బారావు పలు గ్రామాల్లో హిందూ ధర్మాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉడతల రమణారావు, మోటేపల్లి నారాయణ, తూము వెంకన్న, గంగి బాబూరావు, నీలిరాం బాబు, కోసూరి సత్యనారాయణ, వల్లంరెడ్డి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలయోగి మెట్ట తీర్థం



బాలయోగిమెట్ట మెట్లపైకి వెళుతున్న భక్తులు

తుని రూరల్: జగన్నాథగిరి శివారు బాలయోగి మెట్ట వద్ద త్రిమూర్తులుస్వామి తీర్థం (బాలయోగి మెట్ట తీర్థం) ఘనంగా జరిగింది. శుక్రవారం బాలయోగి మెట్టపై ఉన్న త్రిమూర్తులుస్వామిని వేలాది మంది భక్తులు దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తుని పట్టణాన్ని ఆనుకుని ఉండడంతో తుని, ఎస్.అన్నవరం, జగన్నాథగిరి, సమీప గ్రామాలకు చెందిన భక్తులు తీర్థంలో పాల్గొని సందడి చేశారు. రూరల్ ఎస్సై బి.కృష్ణమాచారి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సారాతో వ్యక్తి అరెస్టు



లచ్చిరెడ్డిపాలెంలో సారాతో పట్టుబడిన నిందితుడితో ఎక్సైజ్ అధికారులు

రౌతులపూడి: మండలంలోని లచ్చిరెడ్డిపాలెంలో సారా బట్టీలపై తుని ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 40 లీటర్ల సారాతో బొడ్డు రవి అనే వ్యక్తి పట్టుబడ్డాడు. అతని నుంచి సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు తుని ఎక్సైజ్ సీఐ పట్టాభిచౌదరి తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మండల అధికారుల నంబర్లు

ఏలేశ్వరం:

తహసీల్దార్	- 98499 03921
ఎండీపీఓ కార్యాలయం	- 98493 36599
ఎంఈఓ	- 94942 10420
ఏపీఓ	- 70939 98217
ఏపీఎం	- 73373 16825
ఎస్సై	- 94409 04835
మండల వైద్యాధికారి	- 99662 06287
నగర పంచాయతీ కమిషనర్	- 96520 65430
మండల వ్యవసాయాధికారి	- 83310 56609
ఫారెస్టు రేంజర్	- 94403 28540

కిర్లంపూడి:

తహసీల్దార్	- 98499 03886
ఎంపీడీఓ	- 91009 70617
ఎంఈఓ	- 90009 12335
ఎంఈఓ-2	- 98487 43433
ఏపీఓ	- 83744 46309
ఏపీఎం	- 96523 04151
ఎస్సై	- 94409 04834
కిర్లంపూడి వైద్యాధికారి	- 77024 41029
వీరవరం వైద్యాధికారి	- 89193 43269
గెద్దనాపల్లి వైద్యాధికారి	- 81066 28018
మండల వ్యవసాయాధికారి	- 83310 56601
కిర్లంపూడి పశువైద్యాధికారి	- 89580 44698
భూపాలపట్నం పశువైద్యాధికారి	- 95429 08025
వీరవరం పశువైద్యాధికారి	- 89789 41840
హౌసింగ్ ఏఈ	- 70939 30461
ఇంజినీరింగ్ అధికారి	- 97014 77778

కోటనందూరు:

తహసీల్దార్	80088 03205
ఎంపీడీఓ	98496 63415
మండల వైద్యాధికారి	76750 32399
వ్యవసాయాధికారి	83310 56617
ఎంఈఓ-1	89856 02864
ఎంఈఓ-2	96529 81857
కోటనందూరు పశువైద్యాధికారి	86398 13895
పాతకొట్టాం పశువైద్యాధికారి	94919 34613
ఎస్సై	94409 00773
వెలుగు ఏపీఎం,	80088 04895

ఎండిపోయిన తోరణాల తొలగింపు



పశ్చిమ రాజగోపురం వద్ద ఎండిపోయిన మామిడి తోరణాన్ని తొలగిస్తున్న సిబ్బంది

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని ఆలయ ప్రాంగణంలో ఎండిపోయిన మామిడి తోరణాలను ఎట్టకేలకు శుక్రవారం తొలగించారు. పశ్చిమ రాజగోపురం మెట్ల దిగువన, రూ.1000 వ్రత మండపం దిగువన ముక్కోటి ఏకాదశి రోజు కట్టిన మామిడి తోరణాలు ఎండిపోయినప్పటికీ సిబ్బంది తొలగించలేదు. దీనిపై 'సత్యదేవుని సన్నిధిలో సిబ్బంది నిర్లక్ష్యం' శీర్షికతో శుక్రవారం 'సాక్షి'లో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన అధికారులు శుక్రవారం ఉదయం వాటిని తీయించారు. కాగా తోరణాలు కట్టే బాధ్యత గార్డెన్ విభాగానిది, అవి ఎండిపోయాక తొలగించే బాధ్యత శానిటరీ విభాగానిది అని అధికారులు చెప్పడం విశేషం.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



లంపకలోవ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 28 ఏళ్ల తరువాత కలసిన పూర్వ విద్యార్థులు

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని లంపకలోవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1996-97 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 28 ఏళ్ల తరువాత తాము చదువుకున్న పాఠశాలలోనే కలుసుకున్నారు. అప్పట్లో తమతో కలిసి చదువుకుని పలువురు విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు మృతి చెందారు. తొలుత వారి ఆత్మకు శాంతిచేకూరాలని మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో కలియతిరిగారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. మహిళలకు మ్యూజికల్ చైర్ నిర్వహించారు. విజేతలుగా నిలిచిన జల్లిగంపల సుభ, కూచిపట్ల గాయత్రి, రెడ్డి శ్రీలక్ష్మిలకు యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోడి శ్రీను చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. తాము చదుకుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో బర్ల సూర్యప్రకాశరావు, సూర్నీడి హరిబాబు, బొల్లు వీరనాగేశ్వరరావు, బొందలపు వెంకటరమణ, హరిదాసుల శివాజీ, ప్రగడ రామకృష్ణ, అర్చరపు కన్నయ్య, కందా రాజా, రామిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.

డీటీ నరేష్‌కు తహసీల్దార్‌గా బాధ్యతలు

రౌతులపూడి: స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న పీవీ నరేష్‌కు తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు కలెక్టరు కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు అందినట్టు ఆయన తెలిపారు. ఇప్పటివరకు శంఖవరం తహసీల్దార్ పోతురాజు ఇక్కడ ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా పనిచేశారు. ఆయన స్థానంలో పూర్తి స్థాయి తహసీల్దార్‌గా డీటీ నరేష్ విధులు నిర్వహించనున్నారు.

బెల్లపు ఊట ధ్వంసం



కొత్తపాకలులో డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన బెల్లపు ఊటను గుర్తించిన ఎక్సైజ్ అధికారులు

తొండంగి: మండలంలోని కొత్తపాకలులో సారా స్థావరాలపై శుక్రవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధం చేసిన 2 వేల లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు తుని ఎక్సైజ్ ఎస్సై పట్టాబిచౌదరి తెలిపారు. సారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వనదుర్గ అమ్మవారికి చండీ హోమం



రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి చండీ హోమం నిర్వహిస్తున్న పండితులు

అన్నవరం: రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. పండితులు ఉదయం తొమ్మిది గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హోమం ప్రారంభించారు. 11.30 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలను సమర్పించి ఘనంగా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. వేద పండితులు సంతోష్ ఘనపాఠి, వనదుర్గ ఆలయ అర్చకుడు కోట వంశీ, పరిచారకుడు వేణు, వ్రత పురోహితులు దేవులపల్లి ప్రకాష్ తదితరులు హోమం నిర్వహించారు. 50 మంది భక్తులు రూ.750 టిక్కెట్‌తో హోమంలో పాల్గొన్నారు.

అమ్మవార్లకు కుంకుమ పూజలు

సత్యదేవుని ప్రధానాలయంలో దేవేరి అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారికి ప్రధానార్చకుడు కోట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలోనూ, తొలిపావంచా వద్ద కొలువైన కనకదుర్గ అమ్మవారికి అర్చకుడు చిట్టెం గోపీ ఆధ్వర్యంలో పండితులు కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

బాధితులకు ఆర్థిక సాయం



కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శిస్తున్న మురళీకృష్ణంరాజు

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని పెద్దిపాలెం, ధర్మవరం గ్రామాల్లో బాధిత కుటుంబాలకు వైఎస్సార్ సీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు ఆర్థిక సాయం అందించారు. పెద్దిపాలెం గ్రామానికి చెందిన బందం చిన్నారావు అనారోగ్యంతో కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. కాగా మురళీకృష్ణంరాజు శుక్రవారం ఆయనను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన వేములూరి రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. కార్యక్రమంలో దేవ లక్ష్మణ్, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, కోన బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల పరుగు పోటీలు



కోటనందూరులో ఎడ్ల పరుగు పోటీలు

కోటనందూరు: స్థానిక గొల్లవీధిలో శ్రీకృష్ణయాదవ్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ఎస్సార్‌పేటకు చెందిన నారపాటి రమణ ఎడ్ల బండి ప్రథమస్థానం సాధించింది. కోటనందూరుకు చెందిన శివరాజ్‌బ్రదర్స్ బండి ద్వితీయ, ఎస్సార్‌పేటకు చెందిన అనిమిరెడ్డి రామునాయుడుకు చెందిన ఎడ్లు తృతీయ స్థానం సాధించాయి. ప్రథమ విజేతకు రూ.10 వేలు, ద్వితీయ స్థానానికి రూ.8 వేలు, మూడో స్థానం పొందిన విజేతకు రూ. 6 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



సుబ్బయమ్మపేట అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

గండేపల్లి: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సీఐ వైఆర్కే శ్రీనివాస్ సూచించారు. మండలంలోని సుబ్బయ్యమ్మపేటలో శుక్రవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలు, దొంగతనాల నివారణ, మోటార్ సైకిళ్ల చోరీలు, మహిళా రక్షక్, డ్రగ్స్ నివారణ, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై యువి శివ నాగబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

కోటనందూరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం నుంచి డిసెంబర్ 2025 వరకూ స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం అమలు చేయనున్నట్టు ఎంపీడీఓ వెంకటనారాయణ శుక్రవారం తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం ఉదయం 7 గంటలకు అన్ని గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

స్వచ్ఛ దివస్‌తో పరిసరాలు పరిశుభ్రం

శంఖవరం: స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంతో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని ఎంపీడీఓ ఎస్ఎస్ శర్మ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడో శనివారం గ్రామాల్లో స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు.

నేడు స్వచ్ఛ దివస్ ర్యాలీ

ప్రత్తిపాడు: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్‌పై అవగాహన ర్యాలీలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్ బాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేసి అవగాహన ర్యాలీని ప్రారంభిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఎంపీడీఓ కుమార్‌బాబు కోరారు.

గండేపల్లి: మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ నాతి బుజ్జి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం దీనిపై మండలస్థాయి, పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఓ చంద్రశేఖర్, ఏపీఓ గంగాభవాని, ఈఓ పీఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిరుపయోగం.. అలంకారప్రాయం

- కూలేందుకు సిద్ధంగా సోషల్‌వెల్ఫేర్ హాస్టల్ భవనం
- దీర్ఘకాలం క్రితం మూసివేత
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్న వైనం

తొండంగి: సుదీర్ఘకాలం పాటు విద్యార్థులకు వసతి సేవలందించిన భవనం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఇతర హాస్టళ్లలో మెర్జ్ చేయడంతో తొండంగిలో హాస్టల్‌ను మూసివేశారు. విద్యార్థుల విశ్రాంతి గదులతో పాటు కిచెన్, డైనింగ్ హాల్, ఆఫీస్ రూమ్, స్టోర్ రూమ్ తదితర గదులతో కూడిన ఈ భవనం కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారింది. దీంతో భవనం శిథిలమైంది.

రైతు సేవా కేంద్రం నిర్వహణ

గత ప్రభుత్వ హయాంలో ఈ భవనంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం రైతు సేవా కేంద్రాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ భవనంలో అసాంఘిక కార్యకలాపాల కారణంగా రైతు సేవా కేంద్రాన్ని నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. రాత్రి సమయాల్లో ఆకతాయిలు భవనంలో మద్యం సేవించి మందుబాటిళ్లు పగలగొట్టి పడేశారు. అపరిశుభ్ర వాతావరణంలో అసౌకర్యాల నడుమ రైతు సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల, పురుగుల మందులు నిల్వ చేసేవారు. ప్రస్తుతం భవనం పరిస్థితి అధ్వానంగా మారడంతో రైతు సేవా కేంద్రాన్ని నిర్వహించలేని విధంగా తయారైంది. ఇదే భవనంలో పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ఈ భవనంలో కొన్ని గదుల శ్లాబ్ కూలిపోయింది. మరికొన్ని గదులు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. విశాలమైన ప్రాంగణం ఉండటంతో ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఎంతో విలువైన సోషల్‌వెల్ఫేర్ హాస్టల్ స్థలం ఆక్రమణకు గురికాకుండా సంబంధితశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



భవనం లోపల మందుబాబులు తాగి పడేసిన మద్యం బాటిళ్లు, వ్యర్థాలు



భవనంలో ఒకవైపు కూలిన గదుల శ్లాబ్

రైతు సేవా కేంద్రం మార్చేందుకు చర్యలు



స్థానిక సోషల్‌వెల్ఫేర్ భవనంలో రైతు సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నాం. భవనం పూర్తిగా శిథిల స్థితిలో ఉంది. రైతు సేవా కేంద్రాన్ని మరో భవనంలోకి మార్చేందుకు ఇప్పటికే ఉన్నతాధికారులు సమాచారం ఇచ్చాం. భవనం అందుబాటులో ఉంటే రైతు సేవా కేంద్రాన్ని మారుస్తాం.

– ఎస్.నరసింహం, మండల వ్యవసాయశాఖాధికారి, తొండంగి,

అఖండ హరినామ సంకీర్తనకు అవకాశం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకరస్వామి

ప్రత్తిపాడు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానంలో టీటీడీలో మాదిరిగా నిత్య అఖండ హరినామ సంకీర్తనకు అవకాశం కల్పించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర స్వామి, నిర్భయానంద స్వామి వార్లను భజన మండలి జిల్లా కన్వీనర్ సానా నూకరాజు నాయుడు కోరారు. మండలంలోని ధర్మవరం నూకాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం జిల్లా భజన మండలి సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 5వన పిఠాపురంలో నిర్వహించే భజన మండలి బహిరంగ సమావేశాన్ని జయప్రదం చేయాలని నూకరాజు నాయుడు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్భయానంద స్వామి, విశ్వభారతి స్వామి, కమిటీ సభ్యులు అప్పలనాయుడు, కడారి శ్రీనివాసరావు, సిద్ధ పెద్ది రాజు, నర్సా భాస్కరరావు, కోటవరట్ల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

మండల అధికారులు

కోటనందూరు:

తహసీల్దార్	టి.సుభాష్	8008803205
ఎంపీడీఓ	వెంకటనారాయణ	98496 63415
మండల వైద్యాధికారి	యామిని కావ్య	76750 32399
వ్యవసాయాధికారి	కేజే చంద్రశేఖర్	83310 56617
ఎంఈఓ-1	ఏవీఎస్ శ్రీనివాస్	89856 02864
ఎంఈఓ-2	రామశేఖర్	96529 81857
కోటనందూరు పశువైద్యాధికారి	ఎం.రత్నతేజ	86398 13895
పాతకొట్టాం పశువైద్యాధికారి	ప్రదీప్‌కుమార్	94919 34613
ఎస్సై	టి.రామకృష్ణ	94409 00773
వెలుగు ఏపీఎం	పి.సూర్యకుమారి	80088 04895
ఉపాధిహామీ ఏపీఓ	రాజగోపాల్	70939 98217
ఏఎస్ఓ	ఎస్.వామనమూర్తి	989796696